బాల్‌బ్యాడ్మింటన్‌లో సత్తా చాటిన విద్యార్థిని

షీల్డ్, కప్పు సాధించిన రూప

బోనకల్లు, మార్చి 16: బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో ఈ నెల 10 నుంచి 15వ తేదీ వరకు జరిగిన జాతీయ స్థాయి జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో బోనకల్లులోని రెసిడెన్షియల్ స్కూల్ 9వ తరగతి విద్యార్థిని కె.రూప సత్తా చాటింది. మినీ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో ఆమె తృతీయ స్థానాన్ని సాధించింది. రూపను ప్రిన్సిపాల్ వి.పార్వతి, బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కోచ్ అమరేషు లింగయ్య, ప్రధాన కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు అభినందించారు.

బీఆర్ఎస్ మీడియా కోఆర్డినేటర్‌గా గౌస్

కారేపల్లి, మార్చి 16: బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్‌గా కారేపల్లికి చెందిన షేక్ గౌసుద్దీన్‌ను ఇన్‌చార్జ్ బానోత్ మదన్‌లాల్ నియమించారు. గౌసుద్దీన్‌ను పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు అభినందించారు.

కవితది ముమ్మాటికీ అక్రమ అరెస్టే..

ఖమ్మం: మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు ఆర్‌జేసీ కృష్ణ, చింతకాని: నాగులవంచలో రాస్తారోకో చేస్తున్న నాయకులు, తిరుమలాయపాలెం: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

ఖమ్మం, మార్చి 16: ఎమ్మెల్సీ కవితది ముమ్మాటికీ అక్రమ అరెస్టేనని, మాట వినని ప్రతిపక్షాలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈడీ, సీబీఐలతో దాడులు చేయిస్తోందని బీఆర్ఎస్ నాయకుడు ఆర్‌జేసీ కృష్ణ విమర్శించారు. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ అధినేత కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అరెస్టు చేసిందని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పిలుపు మేరకు ఖమ్మంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన నిరసనలో ఆయన మాట్లాడారు. లిక్కర్ కేసు వ్యవహారం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉండగానే ఈడీ అధికారులు దురుద్దేశ పూర్వకంగానే కవిత ఇంట్లో సోదాలు నిర్వహించారని, ఆమెను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, కొల్లు పద్మ, తొగరు భాస్కర్, షేక్ సకీనా, రెడ్డి, కిషన్‌నాయక్, తిలక్ తదితరులు పాల్గొన్నారు.

మధిరలో..

మధిర, మార్చి 16: స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపాయి. కమల్‌రాజు మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఎదుర్కోలేకనే ఇలాంటి దాడులకు బీజేపీ తెగిస్తున్నదని విమర్శించారు. పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు పల్లబోతుల వెంకటేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు, నాయకులు అరిగె శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, బిక్కి కృష్ణప్రసాద్, కటికల సత్యనారాయణరెడ్డి, ఎవి.రెడ్డి, నరసింహారావు, ఖాదర్, యన్నం శెట్టి అప్పారావు, చావా వేణు, బొగ్గుల వీరారెడ్డి పాల్గొన్నారు.

బోనకల్లులో..

బోనకల్లు, మార్చి 16: స్థానిక జయశంకర్ విగ్రహం వద్ద ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు దహనం చేశారు. బంధం శ్రీనివాసరావు, బానోత్ కొండ, మోదుగుల నాగేశ్వరరావు, చల్ది ప్రసాద్, పండగ సీతారాములు, రమేష్, నోముల వెంకటేశ్వర్లు, దొప్పా కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెంలో..

తిరుమలాయపాలెం, మార్చి 16: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించి, మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న, నాయకులు ఆర్మీ రవి, పోలెపొంగు వెంకటేశ్వర్లు, కొప్పుల శ్రీను, గంట కృష్ణ, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైరాలో..

వైరా టౌన్, మార్చి 16: మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు వైరాలో ధర్నా నిర్వహించి, మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, ముళ్ళపాటి సీతారాములు, కట్టా కృష్ణార్జున్‌రావు, షేక్ లాల్ మహ్మద్ పాల్గొన్నారు.

చింతకానిలో..

చింతకాని, మార్చి 16: మండలంలోని నాగులవంచలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు రాస్తారోకో చేశారు. గురజాల హనుమంతరావు, వంకాయలపాటి వెంకటలచ్చయ్య, బోడ్డు వెంకట్రామారావు, తిరుపతి కొండలరావు, భిక్షం, తిరపయ్య, వెంకటేశ్వర్లు, అంబటి వెంకటి, టి.కృష్ణ, షేక్ మధార్ పాల్గొన్నారు.

ముదిగొండలో..

ముదిగొండ, మార్చి 16: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో చేశారు. వాచేపల్లి లక్ష్మారెడ్డి, గడ్డం వెంకటి, బత్తుల వీరారెడ్డి, పోట్ల ప్రసాద్, తోట ధర్మారావు, పాము సిల్వరాజు, కోటి అనంతరాములు, అమరయ్య, కోడెబాబు, భిక్షం, వీరబాబు, బంక మల్లయ్య, పంది శ్రీను, పోట్ల రవి పాల్గొన్నారు.

సత్తుపల్లిలో..

సత్తుపల్లి, మార్చి 16: స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తూరు ఉమామహేశ్వరరావు, దొడ్డా శంకర్‌రావు, చల్లగుళ్ల కృష్ణయ్య, షేక్ రఫీ, అంకమరాజు, మట్టా ప్రసాద్, వల్లభనేని పవన్, వేములపల్లి మధు, కాలినేని వెంకటేశ్వరరావు, కంచర్ల నాగయ్య, షేక్ అయూబ్‌పాషా, మరికంటి శ్రీను, గుండ్ర రఘు, మేకల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

కల్లూరులో..

కల్లూరు, మార్చి 17: స్థానిక ప్రధాన సెంటర్‌లో బీఆర్ఎస్ నాయకులు-కార్యకర్తలు నిరసన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కట్టా అజయ్‌బాబు, లక్కినేని రఘు, కాటంనేని వెంకటేశ్వరరావు, కొరకొప్పు ప్రసాద్, ఎండి.ఇస్మాయిల్, ఎస్‌కె.కమ్లీ, మేకల కృష్ణ, సరాబు వెంకటేశ్వరరావు, దేవరపల్లి భాస్కరరావు, నందిగామ ప్రసాద్, సిహెచ్.కిరణ్, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పెనుబల్లిలో..

పెనుబల్లి, మార్చి 16: స్థానిక వీ.ఎం.బంజర రింగ్ సెంటర్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. భూక్యా ప్రసాద్, చెక్కిలాల లక్ష్మణరావు, మందడపు అశోక్‌కుమార్, తేజావత్ తావూనాయక్, కోమటి ప్రసాద్, దొడ్డపునేని రవి, ఆళ్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

బాల్యానికి భరోసాగా 'హార్వెస్ట్'

ఖమ్మం రూరల్, మార్చి 16: గ్రామీణ ప్రాంతమైన రూరల్ మండలంలోని కరుణగిరిలో కార్పొరేట్ స్కూల్ హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్ ఏర్పాటు అభినందనీయమని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం పాఠశాలలో జరిగిన ద్వితీయ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గౌరవ అతిథులుగా డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, ఫెమా ప్రెసిడెంట్ మువ్వా శ్రీనివాసరావు, హార్వెస్ట్ విద్యా సంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్.పార్వతీరెడ్డి పాల్గొన్నారు. మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. నాణ్యమైన విద్యను అందించడంలో హార్వెస్ట్ యాజమాన్యం అంకితభావంతో కృషి చేస్తున్నదన్నారు. కార్యక్రమం లో కరస్పాండెంట్ రవిమారుత్, హెచ్ఎం ఎంపీ రాజన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మధిరలో మెగా లోక్ అదాలత్

మధిర, మార్చి 16: మధిర కోర్టులో శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 1,045 కేసులు పరిష్కారమయ్యాయి. ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ఎం.అబ్రహం, ఏపీపీలు నాగలక్ష్మి, భద్రయ్య పాల్గొన్నారు.

సత్తుపల్లిలో..

సత్తుపల్లి రూరల్, మార్చి 16: జాతీయ లోక్‌అదాలత్‌లో భాగంగా సత్తుపల్లి కోర్టులో శనివారం లోక్ అదాలత్ ఏర్పాటైంది. మొత్తం 862 కేసులను పరిష్కరించినట్లు సీనియర్ సివిల్ జడ్జి అరుణకుమారి తెలిపారు. పీడీఎం ఆయేషాసరేన్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి లావణ్య, ఏపీపీ అనిశెట్టి రఘు, సీఐలు కిరణ్, వెంకటేష్‌గౌడ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పాకాలపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మైనింగ్ ఏడీగా సాయినాథ్

మామిళ్లగూడెం, మార్చి 16: జిల్లా మైనింగ్ శాఖ ఏడీగా బదిలీపై వచ్చిన సాయినాథ్ శనివారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ముందుగా కలెక్టర్ గౌతమ్‌ను మార్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మైనింగ్ శాఖలో సహాయ జియాలజిస్టుగా బదిలీపై వచ్చిన రమేష్ బాధ్యతలు స్వీకరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

కొణిజర్ల, మార్చి 16: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన ఘటన కొణిజర్లలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన ఉపేందర్ (20) అనే యువకుడు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కొణిజర్ల నుంచి మల్లుపల్లి వెళ్తున్న ఆటో ఇతడి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఉపేందర్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఆటోలో ప్రయాణిస్తున్న శాంతి, మోతీలకు గాయాలయ్యాయి.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **షేక్ ఫాతిమా,** S/o : **షేక్ చాంద్‌పాషా, వయస్సు :** 29 సం||లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** ఇ.నెం. 1-84, వెంగళరావు నగర్, సబ్ స్టేషన్ దగ్గర, అయ్యగారి పేట, సత్తుపల్లి, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రార్ మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, సత్తుపల్లి మండల పరిషత్, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాకా కిష్టారం గ్రామ పంచాయితీ కిష్టారం గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా కిష్టారం గ్రామములో ఉన్న ఖాళీ నివేశన స్థల సర్వే నెం. 343/ఆ/1/1 మింజుమలె 242 చ||గ||లు, **డాక్యుమెంట్ నెం. 103/2024** గల స్థలమునకు హద్దులు : **తూర్పు :** అమ్మిన వారి మిగులు స్థలము - ఆస్తి కొలత 39.6 అడుగులు, **దక్షిణం :** ఈ రోజున నాచే రిజిస్ట్రీపొందిన భీమిరెడ్డి కృష్ణారెడ్డి గారి స్థలము - ఆస్తి కొలత 50 అడుగులు, **పడమర :** 18 అడుగుల వెడల్పు గల రోడ్డు - ఆస్తి కొలత 39.6 అడుగులు, **ఉత్తరం :** ఈ రోజున నాచే రిజిస్ట్రీపొందిన రామడుగు రాంబాబు గారి స్థలము - ఆస్తి కొలత 50 అడుగులు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **వడిత్య లింగమ్మ** W/o : **నాగేశ్వరరావు, వయస్సు :** 38సం||లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** ఇ.నెం.4-105, కూసుమంచి గ్రామం మరియు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని ఖమ్మం జిల్లా కూసుమంచి రెవిన్యూ మండలం, కూసుమంచి గ్రామపంచాయితీ పరిధిలోని, కూసుంచి రెవిన్యూ సర్వే నెం. 219/ఆ, మింజుమలే, నివేశన ఖాళీ స్థలం పార్ట్, **డాక్యుమెంట్ నెం.5335/2023,** విస్తీర్ణము : 150-00 చ||గ|| = 125-41 చ||మీ|| గలట్టి స్థిరాస్తికను హద్దులు : **తూర్పు:** ఎ. సైదులు గారి గృహము ఇంటి నెం. 3-43, **పడమర :** విక్రయించిన వారి ఖాళీ స్థలం పార్ట్, **ఉత్తరం :** వి. రమేష్ గారి గృహము ఇంటి నెం. 3-42, **దక్షిణము :** 20 అడుగుల వెడల్పు గల రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కుక్కా పుష్పావతి,** S/o : **చెన్నకేశవులు, వయస్సు :** 28 సం||లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** రఘునాధగూడెం గ్రామం, కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు, జిల్లా పరిషత్ ఖమ్మం, కల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు పరిధిలోని కల్లూరు మండలం, రఘునాధగూడెం గ్రామ పంచాయితీ, రఘునాధగూడెం గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా సర్వే నెం. 13/ఇ దాఖలా య||0-14 కుంటల మింజుమలె విస్తీర్ణం : 242 చ||గ||లకు సమానమగు 203-28 చ||మీ||లు, **డాక్యుమెంట్ నెం. 136/2012** గల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు :** గ్రామ పంచాయితీ రోడ్డు (28.65 అడుగులు), **పడమర :** జక్కంపూడి లక్ష్మీనర్సయ్య గారి స్థలము (28.65 అడుగులు), **ఉత్తరం :** రాచకుండ్ల ధనుంజయాచార్యులు గారి స్థలము (76 అడుగులు), **దక్షిణం :** కుక్కా చెన్నకేశవులు గారి స్థలము (76 అడుగులు)

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం -2 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ఉడతనేని అప్పారావు** S/o: **సత్యం, (లేటు) వయస్సు :** 55సం||లు, **వృత్తి :** వ్యవసాయం, **నివాసం :**కిష్టారం గ్రామం, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలం, అయ్యగారిపేట గ్రామ పరిధిలోన గల సర్వే నెం. 103/E, లో **డాక్యుమెంట్ నెం. 1138/1991.** ఖాళీ స్థల విస్తీర్ణము : 907.50 చ||గ|| లేక సమానము 758.58 చ||మీ|| గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు:** మన్మధరావు, కండక్టర్ గారి స్థలము మరియు Land of Applicant, **పడమర :** రోడ్డు, **ఉత్తరం :** Land of Applicant, **దక్షిణము :** బజారు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **షేక్ సైదులు,** S/o : **అసన్, వయస్సు :** 35 సం||లు, **వృత్తి :** వ్యాపారం, **నివాసం :** ఇ.నెం. 7-26, పాలవాడ, సిద్ధారం రోడ్డు, సత్తుపల్లి మున్సిపాలిటీ, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా, పెనుబల్లి మండల పరిషత్, టేకులపల్లి గ్రామ పంచాయితీ, టేకులపల్లి గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా స్టేట్ హైవేకు ఆనుకొని వున్న ఖాళీ నివేశన స్థల సర్వే నెం. 249/అ, 251/అ1, 259/ఇ1, 257/అ1, 248/అ/2, 250/అ, 247/అ మింజుమలె ప్లాట్ నెం. 182 దాఖా 232 చ||గ|| స్థలమునకు సరియగు 193.979 చ||మీ||లు, **డాక్యుమెంట్ నెం. 2403/2023** గల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు :** 33 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఆస్తి కొలత 36 అడుగులు, **దక్షిణం :** ప్లాట్ నెం. 183 దాఖలా స్థలము, ఆస్తి కొలత 58 అడుగులు, **పడమర :** తల్లపురెడ్డి ప్రతాపరెడ్డి వగైరాల స్థలము, ఆస్తి కొలత 36 అడుగులు, **ఉత్తరం :** ప్లాట్ నెం. 181 దాఖలా స్థలము, ఆస్తి కొలత 58 అడుగులు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **భూక్య వనిత,** D/o : **నర్సింహ, వయస్సు :** 32 సం||లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** ఇ.నెం. 6-14, లాల్‌సింగ్ తండ, గైగోళ్ళపల్లి గ్రామము, కూసుమంచి మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా, కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని, కూసుమంచి మండలము, గైగోళ్ళపల్లి రెవిన్యూ, లాల్‌సింగ్ తండ గ్రామపంచాయితీ పరిధిలో నందు గల A.C.C. గృహము నెం. 5-19/1, విస్తీర్ణము : 513.63 చ||గ||లు = 429.46 చ||మీ||లు, Assessment No. 570, A.C.C. Roof House (Including Toilets) : 219.35 Sq.fts, నందు శానిటరీ సమస్త ఫిట్టింగ్స్, **డాక్యుమెంట్ నెం. 402/2014** గల స్థిరాస్తికను హద్దులు : **తూర్పు :** G.P. Road, **పడమర :** Open place of Bhukya Narasimha, **ఉత్తరం :** Open Place of Dharavath Venkat, **దక్షిణం :** Muthyalamma Gudi Daari.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బాణోత్ పాప్‌లాల్,** S/o : **బిక్షం, వయస్సు :** 25 సం||లు, **వృత్తి :** ఉద్యోగం, **నివాసం :** ఇ.నెం. 8-1, యేనెకుంటతండ గ్రామము, కాకరవాయి పోస్టు, తిరుమలాయపాలెం మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారెన్సుల రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం గ్రామ పంచాయితీ పరిధిలో గల ఏ వార్డునకు, బ్లాకునకు చెందనటువంటి ఏదులాపురం రెవిన్యూ గ్రామ సర్వే నెం. 244, 247, 247/అ, 249/అ, 328/అ1, 329/అ1 మిం.లే., ప్లాటు నెం. 40, ఖాళీ స్థల విస్తీర్ణము : 216-66 చ||గ|| = 181-14 చ||మీ||, **డాక్యుమెంట్ నెం. 1273/2011** గల స్థిరాస్తికను హద్దులు : **తూర్పు :** ప్లాటు నెం. 39, **పడమర :** 30'-0'' వెడల్పు గల ప్రపోజుడు రోడ్డు, **ఉత్తరం :** పార్టు నెం. 41, **దక్షిణం :** 30'-0'' వెడల్పు గల ప్రపోజ్డ్ రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఎంపీ నామాకు బర్త్‌డే విషెస్ చెప్పిన రాష్ట్రపతి

ఖమ్మం, మార్చి 16: ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్రపతి ద్రౌపదిముర్ము శనివారం ప్రత్యేక సందేశం పంపారు. భగవంతుడు నామాకు మంచి ఆరోగ్యాన్ని, సంతోషాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నట్లు అందులో పేర్కొన్నారు.

నూతన జంటకు 'రామోజీరావు' ఆశీర్వాదం

ఎంపీ నామా నాగేశ్వరరావు చిన్న కుమారుడు భవ్యతేజ వివాహం శేష మనోజ్ఞ జ్యోతితో ఇటీవల జరగగా.. ఆ నూతన దంపతులను ఆశీర్వదిస్తూ ఈనాడు గ్రూపు సంస్థల అధినేత సీహెచ్ రామోజీరావు శనివారం ప్రత్యేక సందేశం పంపారు. అలాగే ఐడీబీఐ ఎండీ, సీఈవో రాకేశ్‌శర్మ కూడా నూతన వధూవరులను దీవిస్తూ సందేశం పంపారు.

'పాలేరు'ను అగ్రగామిగా నిలుపుతా

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి: మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి, మార్చి 16: పాలేరు నియోజకవర్గాన్ని అన్నింటా అగ్రగామిగా నిలుపుతానని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయన శనివారం కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో పర్యటించారు. కూసుమంచిలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. జీళ్లచెరువులో సీసీ రోడ్లను ప్రారంభించారు. నేలకొండపల్లి మండలం చెన్నారంలో రాజేశ్వరపురం-పాలారం రోడ్డు విస్తరణకు, చెరువుమాధారంలో సీసీ రోడ్లు-సైడ్ కాలువకు శంకుస్థాపన చేశారు. కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఐదింటిని వంద రోజుల్లోనే అమలు చేశామన్నారు. రేషన్ కార్డులను త్వరలోనే జారీ చేస్తామన్నారు. అదనపు కలెక్టర్ మధుసూధన్ నాయక్, ఎస్‌ఈలు శ్యాంప్రసాద్, చంద్రమౌళి, స్పెషల్ ఆఫీసర్ శ్రీరాం, ఈఈలు పుష్పలత, వాణిశ్రీ, ఏసీపీ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి పటిష్ట చర్యలు

ఖమ్మం రూరల్, మార్చి 16: పాలేరు నియోకవర్గం సమగ్ర అభివృద్ధికి పటిష్ట చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. మండలంలో ఉన్న ఖమ్మం 1వ డివిజన్ కైకొండాయిగూడెంలో సీసీ రోడ్లు, సైడ్ కాల్వలకు శనివారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల చొప్పున ఇస్తామన్నారు. ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ మధుసుధన్ నాయక్, స్పెషల్ ఆఫీసర్ కె.శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

రైతులను రక్షించుకోవడం అందరి బాధ్యత

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం వ్యవసాయం, మార్చి 16: యావత్ మానవాళికి అన్నంపెట్టే రైతన్నలను రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో రెల్లుడు, హమాలీలు, దడవాయిలకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమానికి రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్ పి.లక్ష్మీబాయితో కలిసి మంత్రి పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్మికులు, వ్యాపారులను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. సాగుకు అవసరమైన కరెంట్ అందివ్వాలనే ఉద్దేశంతో రోజుకు రూ.50 కోట్ల నిధులను ప్రభుత్వం వెచ్చిస్తున్నట్లు తెలిపారు. కొద్దిరోజుల్లో ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు మహర్దశ రాబోతుందన్నారు. రూ.100 కోట్ల నిధులతో మోడల్ మార్కెట్ నిర్మాణం కాబోతుందన్నారు. మార్కెట్లో పనిచేస్తున్న కార్మికులు, త్రీటౌన్ ప్రాంత ప్రజలకు దుమ్ము, ధూళి సమస్య తీరుతుందన్నారు. రూ.50 లక్షల వ్యయంతో 2,600 మంది కార్మికులకు యూనిఫామ్స్ అందజేశారు. ఇటీవల అగ్ని ప్రమాదంలో పంట నష్టపోయిన వ్యాపారికి రూ.35 లక్షల బీమా చెక్కు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, వరంగల్ రీజియన్ మార్కెటింగ్‌శాఖ జేడీ మల్లేషం, డీడీ రాజునాయక్, డీఎంవో అలీం, నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, మానుకొండ రాధాకిషోర్, దిగుమతిశాఖ అధ్యక్షుడు దిరిశాల వెంకటేశ్వర్లు, ఆయా డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేయాలి

రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్

మామిళ్లగూడెం, మార్చి16: లోకసభ ఎన్నికల షెడ్యూల్ వెలువడిని నేపథ్యంలో ఎన్నికల కోడ్‌ను పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, డీజీపీ రవి గుప్తా, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్‌దత్, అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్‌నాయక్, నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, ట్రెయినీ ఐపీఎస్ మౌనికతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ.. నూతన కలెక్టరేట్లో ఎన్నికల నిర్వహణ కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అవసరమైన సిబ్బంది, వసతులు కల్పించాలని అన్నారు. అధికారులు తమకు కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. సమావేశంలో ఎస్డీసి ఎం.రాజేశ్వరి, జడ్పీ సీఈవో వినోద్, డీఆర్డీవో సన్యాసయ్య, సీపీవో శ్రీనివాస్, ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు పాల్గొన్నారు.

పోరాటాలు, త్యాగాలతోనే హక్కుల సాధన: కూనంనేని

ఖమ్మం కమాన్‌బజార్, మార్చి 16: పోరాటాలు, త్యాగాలతోనే కార్మికులు తమ హక్కులను సాధించుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఖమ్మంలోని స్థానిక టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్లో శనివారం ప్రారంభమైన ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ మూడో మహాసభలో ఆమె మాట్లాడారు. 1956లో ఆర్టీసీలో ఉద్భవించిన మొట్టమొదటి సంఘం ఎంప్లాయీస్ యూనియన్ అని అన్నారు. సంఘం నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి రానివ్వొద్దు ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి, మార్చి 16: నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి రాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆదేశించారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో వారితో ఆమె శనివారం సమావేశమయ్యారు. నియోజకవర్గం నీటి లభ్యతపై ఆరా తీశారు. నీళ్లు పడని బోరు బావులను డమ్మీ చేయించాలన్నారు. తాగునీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి నివేదిక ఇవ్వాలని, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ స్వరూపరాణి, ఐదు మండలాల ఏఈలు పాల్గొన్నారు.

మత్స్య ఉత్పత్తులకు మంచి అవకాశాలు

కూసుమంచి, మార్చి 16: తెలంగాణాలో మత్స్య ఉత్పత్తులకు మంచి అవకాశాలు ఉన్నాయని ఒడిశాలోని గజపతి జిల్లా సీతాపూర్ వరకల్‌ముండిలోగల స్కూల్ ఆఫ్ ఫిషరీస్ రీసెర్చ్ ప్రొఫెసర్ డాక్టర్ జి.విద్యాసాగర్ రెడ్డి అన్నారు. ఆధునిక మత్స్య ఉత్పత్తులపై పీవీ నర్సింహారావు పశు-వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని పాలేరు మత్స్య పరిశోధనాకేంద్రంలో శిక్షణాశిబిరం శనివారం ముగిసింది. మూడు రోజులపాటు జరిగిన ఈ శిబిరంలో ఐదు జిల్లాల మత్స్య రైతులు హాజరయ్యారు. రైతులు వ్యవసాయంతోపాటు మత్స్య పెంపకం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చని అన్నారు. శాస్త్రవేత్తలు డాక్టర్ శ్యాంప్రసాద్, శాంతన్న, రవీందర్ పాల్గొన్నారు.

'అమ్మ ఆదర్శ' కమిటీలతో మౌలిక వసతుల కల్పన

జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, మార్చి 16: ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసి, కనీస మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ గౌతమ్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీఎంలతో మహిళాశక్తి కార్యక్రమంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ప్రతి పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయాలని, కమిటీకి మహిళా సంఘం నాయకురాలు అధ్యక్షురాలిగా, హెచ్ఎం మెంబర్ కన్వీనర్‌గా ఉంటారని తెలిపారు. జూన్ 10వ తేదీలోగా అమ్మ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక వసతులు చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి.మధుసూదన్‌నాయక్, డీఈవో సోమశేఖర శర్మ, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి సన్యాస య్య, జడ్పీ సీఈఓవ వినోద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా అమలు చేయాలి: కలెక్టర్

మామిళ్లగూడెం, మార్చి 16: ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. లోకసభ సాధారణ ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో శనివారం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు చెందిన వ్యక్తుల ఫ్లెక్సీలు, బ్యానర్లు, గోడ వ్రాతలు తొలగిస్తున్నట్లు తెలిపారు. కార్యాలయాలు, ప్రభుత్వ ఆస్తులపై రాజకీయ పక్షాల ఫొటోలు ఉన్న వాటిని తొలగించడం, ప్రభుత్వ వెబ్ సైట్లలో క్యాలెండర్లపై రాజకీయ పక్షాల ఫొటోలు తొలగించాలని పేర్కొన్నారు.

లోక్ అదాలత్‌లో 3,210 కేసుల పరిష్కారం

ఖమ్మం జిల్లా న్యాయమూర్తి బీఎస్ జగ్జీవన్‌కుమార్


కేసులు పరిష్కరిస్తున్న జిల్లా న్యాయమూర్తులు

ఖమ్మం లీగల్, మార్చి 16: ఖమ్మం జిల్లా న్యాయమూర్తి బీఎస్ జగ్జీవన్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 3,210 కేసులు పరిష్కరమయ్యాయి. లోక్ అదాలత్ విజయవంతానికి గాను సంస్థ కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అబ్దుల్ జావేద్ పాషా గత నెలలోనే జాతీయ లోక్ అదాలత్ బెంచిలను ఏర్పాటు చేయగా.. మార్చి 1 నుంచి ముందస్తు లోక్ అదాలత్ కేసుల పరిష్కారాలు ప్రారంభమయ్యాయి. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కే.ఉమాదేవి 541 విద్యుత్ చౌర్యం కేసులను పరిష్కరించారు. మూడో అదనపు జిల్లా జడ్జి డీ.రాంప్రసాదరావు మోటరు వాహన ప్రమాద కేసులు పరిష్కరించి బాధితులకు నష్టపరిహారం ఇప్పించారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎంఏ జావేద్‌పాషా సివిల్ కేసులను పరిష్కరించడంతో పాటు న్యాయసేవా సంస్థ కార్యదర్శి హోదాలో వివిధ బెంచీలను సమన్వయ పరిచారు. ద్వితీయ శ్రేణి మేజిస్ట్రేట్ సయ్యద్ సలీం ట్రాఫిక్ కేసులు తదితర పెట్టీ 3,92,510 కేసులను పరిష్కారించారు.

సర్వజ్ఞ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రచయిత యండమూరి, ట్రైనీ ఐపీఎస్ మౌనిక

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 16 : నగరంలోని సర్వజ్ఞ పాఠశాల వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథులుగా రచయిత యండమూరి వీరేంద్రనాథ్, ట్రైనీ ఐపీఎస్ మౌనిక హాజరై ప్రసంగించారు. సర్వజ్ఞ పాఠశాల ఎంపిక చేసుకోవడంతోనే మీ ప్రాథమిక విద్య విజయవంతమవుతుందన్నారు. చదువుతోపాటు అన్నిరంగాల్లో రాణించేలా శిక్షణ ఇవ్వడం పట్ల పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెడల్స్ అందించారు. చిన్నారుల నృత్యాలు అలరించాయి. పాఠశాల చైర్మన్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, డైరెక్టర్ కొలిపార నీలిమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విన్‌ఫీల్డ్ స్కూల్‌లో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మేళా


మేళాను ప్రారంభిస్తున్న కొండపల్లి శ్రీరామ్

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 16 : అరగదీసిన అగ్గిపుల్ల, వినియోగం లేని చీపురుపుల్ల, చిత్తు కాగితాలు.. ఇవేమి వ్యర్థం కావు. వాటితో అందమైన ఆకృతులు తయారుచేయవచ్చు. ఎలాంటి ఖర్చు లేకుండా అలా తయారు చేసిన ఆకృతులతో శనివారం నగరంలోని విన్‌ఫీల్డ్ పాఠశాలలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మేళాను నిర్వహించారు. ఉపాధికల్పనాధికారి కొండపల్లి శ్రీరామ్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మేళాలో ప్రదర్శించిన వస్తువులు కొనగా వచ్చిన నగదును అనాధ శరణాలయానికి విరాళంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు, పాఠశాల డైరెక్టర్స్ గద్దె పుల్లారావు, పోలవరపు శ్రీకాంత్, మన్నె కిషోర్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.